www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 17, జనవరి 2025

పేజీలు: 04



# ముత్యాల ముగ్గుల అల్లికలతో

# సింగిడైన పాలకుర్తి



- ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మురిపించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు
- అంబరాన్నంటిన అమ్మలక్కల సంబరాలు మహిళలలో ఉన్న సృజనాత్మకతకు నిలువుటద్దం
- ముగ్గులు, గొబ్బెమ్మలు, నవధాన్యాలతో ముస్తాబైన పాలకుర్తి
- గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన నియోకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి

2వ పేజీలో..





## ఘనంగా ఉమామహేశ్వరుని

# కళ్యాణోత్సవం

- కళ్యాణ ఘటంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే
- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన పాలకమండలి

అచ్చంపేట,
(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 16:

నల్లమల్ల కొండల్లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరుని కన్నుల పండగ ఆది దంపతుల కళ్యాణం నల్లమల్లలోని ఈ ఘటానికి పూర్వవైభవంగాటంగా చెప్పుకుంటారు నల్లమల్ల ప్రాంత ప్రజలు మరియు భక్తులు అదేవిధంగా స్వామివారికి ఆనవాయితీ ప్రకారము ప్రభుత్వ తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు జిల్లాలోని నలు మూలల నుండి మరియు తెలుగు రాష్ట్రాలు కర్ణాటక కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాల నుండి కూడా ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొంటారు. ఈ కళ్యాణవాసం నాగర్ కర్నూలు

మిగతా 2లో..



# మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి



- జిల్లాలో చెలరేగుతున్న మైనింగ్ మాఫియా
- తాటిపాములలో అనుమతులు లేకుండా యథేచ్చగా బ్లాస్టింగ్
- బ్లాస్టింగ్ ధాటికి ఇండ్లకు బీటలు
- పిల్లలు, గర్భిణీలు, వృద్ధుల ప్రాణాలకు ముప్పు
- ప్రజల జీవితాలకు మరియు ఆస్తులకు రక్షణ కల్పించాలి
- బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

మెయిన్ పేజీ..









# ముత్యాల ముగ్గుల అల్లికలతో సింగిడైన పాలకుర్తి

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)–జనవరి 16:**

నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సంక్రాంతి పండుగ సందడితో శోభిల్లింది. మనసు పొరల్లో ఆడిన ఆనందం, ఉరకలేస్తున్న ఉత్సహంతో నాట్యమాడుతూ హనుమాండ్ల ఝాన్సీ రాజేందరెడ్డి, దంపతులకు స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల, గ్రామాలకు చెందిన ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందరెడ్డి, దంపతులు వాహనంపై వస్తుంటే సంక్రాంతి పండుగ లక్ష్మి తరలివస్తున్నట్లుంది.వారిని ఆప్యాయతగా ఎదరుకొని జేజేలు పలికారు. ఐలోని మల్లన్న, కొమురవెల్లి మల్లికార్జున స్వామి, మేడారం సమ్మక్క–సారలమ్మల జాతరకు వెళ్తున్న సంబరంగా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి, ఝాన్సీ రాజేందరెడ్డి, దంపతులు వాహనం ముందు డ్యాన్సలు చేస్తూ, ఈలలు వేస్తూ, కేరింతలతో ఊగిపోవడం ఒక విశేషం. స్థానిక సంస్థలు ఎన్నికలు రాకముందే ఆ వాతావరణాన్ని తలిపించే విధంగా ఊరేగింపు కనిపించింది. ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొని పోటీపడుతూ సంక్రాంతి ముగ్గులు వేశారు. మరోపక్కా యువకులకు కబడ్డీ పోటీలు ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు కొన్ని గ్రామాలలో నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఆమె భర్త రాజా రామ్మోహన్ రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఇలా పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలలో మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం వల్ల నియోజకవర్గంలోని ప్రజల్లో ఆనందానికి అవదులు లేవని చెప్పవచ్చు.



## ఆరు మండలలో అంగరంగ వైభవంగా జరిగిన ముగ్గుల పోటీలు

వివిధ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజేసారు.. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళా రూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.




కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు.

సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. మంచి స్పందన వచ్చింది అని ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచింది.

## జిల్లాస్థాయి క్రీడా ఉత్సవాలు యువతలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలి

జిల్లాస్థాయి క్రీడా ఉత్సవాలు యువతలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదని, గ్రామీణ స్థాయిలోనూ క్రీడా సౌకర్యాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నదని వివరించారు.. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని రాష్ట్రం తరఫున జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువ క్రీడాకారులకు పిలుపునిస్తూ, క్రీడలను మనుగడగా తీసుకొని కృషి చేయాలని, విజయాల కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా జీవితంలో ఉన్న ప్రతిస్పర్ధలను అధిగమించే శక్తి ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధం సంఘ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడా ప్రేమికులు,పెద్ద సంఖ్యలోహాజరై విజయవంతం చేశారు.

## ఆలేటి ఎల్లమ్మ తల్లి బోనం ఎత్తిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో ఆలేటి ఎల్లమ్మ జాతర ఘనంగా నిర్వహించబడిరది. ఈ జాతరలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా వారు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి పట్ల భక్తి, విశ్వాసం, సాంప్రదాయాల రక్షణ భారతీయ సంస్కృతిలో ఎల్లమ్మ తల్లి వంటి దేవతలు ప్రజలకు ధైర్యం, శక్తి, భక్తి ప్రేరణను అందిస్తారని అన్నారు. జాతరలు మతపరమైన ఆధ్యాత్మికతను మాత్రమే కాకుండా, ప్రజల సంస్కృతిని సంప్రదాయాలను రక్షించేందుకు మార్గం చూపుతాయని తెలియజేశారు.

ఇలాంటి జాతరలు సమాజంలోని ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తాయని, భక్తి మార్గంలో అందరూ సమానంగా భాగస్వాములవుతారని పేర్కొన్నారు. స్థానిక అభివృద్ధి జాతరలు ప్రాంతీయ ఆర్థిక ప్రగతికి కూడా దోహదపడతాయని, వీటి ద్వారా స్థానికుల జీవితాల్లో ఒక ప్రత్యేకమైన సంతోషాన్ని నింపడం జరిగుతుందని తెలిపారు..ఈ జాతర నిర్వహణలో కృషి చేసిన గ్రామ ప్రజలకు నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామస్తుల సత్సంకల్పం, సంప్రదాయ పరిరక్షణలో చూపిన శ్రద్ధ ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.రాయపర్తి మండలంలోని పెరికవేడు గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించబడే శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జాతరలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామివారి క్షేత్ర పుణ్యాన్ని పరిశీలించి భక్తుల తాకిడి మరింతగా పెరిగిందని తెలిపారు. గ్రామస్థులు ఝాన్సీ రాజేందర్ రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. పూల హారాలు, సంప్రదాయ రీతిలో ఆతిథ్యం అందించారు. గ్రామంలో వారి హాజరు పెద్ద సంబరంగా మారింది.. జాతర సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంప్రదాయాల ప్రాధాన్యం..జాతరలు మన పూర్వీకుల సంప్రదాయాలకు ప్రతీకలని, ఇవి ప్రజల ఆధ్యాత్మికతను,భక్తిభావాన్ని పెంచుతాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్తుల సంఫీభావాన్ని పెంచుతాయని ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్ర అభివృద్ధి కోసం తగిన చర్యలు చేపట్టుతామని తెలిపారు.. ఈ జాతరలో పాల్గొనడం ద్వారా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ్రామస్తులతో మరింత సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు. భక్తుల ప్రోత్సాహం, గ్రామ ప్రజల ఉత్సాహం, సంప్రదాయాల పరిరక్షణకు ఇచ్చిన ప్రాముఖ్యత ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు,యూత్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఉమామహేశ్వరుని కళ్యాణోత్సవం

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామం పరిధిలో సిరిసిల్ల ఆలయానికి ఉత్తర ముఖ ద్వారంలో వెలసిన భక్తుల యొక్క కోరిక తీరుస్తున్న శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్రాబాద్, అచ్చంపేట బల్మూర్ లింగాల పదర ఇతర మండలాల నుంచి వివిధ గ్రామాల నుండి భక్తులు డప్పు వాయిద్యాలతో ఊరేగించి ఉమామహేశ్వర క్షేత్రానికి కళ్యాణ మహోత్సవానికి ఆయా గ్రామాల నుండి తలంబ్రాలను సమర్పించారు. అదేవిధంగా గురువారం తెల్లవారు జామున నాలుగు ఉమామహేశ్వరుని ఆది దంపతులు శివపార్వతుల కళ్యాణముఅంగరంగ వైభవంగా నిర్వహించారు. లాంచనాల ప్రకారము ఈ మహా ఘట్టానికి ఆడవాయితిపరాకారము అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అనంతరము వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండ దిగువన ఉన్న శ్రీవు భోగా మహేశ్వరంలో నూతనంగా నిర్వహించిన కళ్యాణ మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఆదిదంపతులైన శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాతర బ్రహ్మోత్స వాలకు అన్ని రకాల ఏర్పాట్లను ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బిరం మాధవరెడ్డి, పాలక మండల సభ్యు లు ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. శివపార్వతుల కళ్యాణ వైశానికి జిల్లా నలు మూలల నుంచి భారీగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, భక్తులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బ్రహ్మోత్సవాలకు, జాతరలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో శ్రీనివాసరావు, పాలకమండలి తగిన చర్యలు తీసుకున్నారు.



# వెల్టూర్‌లో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన

### -ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

పెద్దమందడి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య లోపానికి ప్రధాన కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు వెల్టూర్ గ్రామ వీవర్స్ కాలనీలో జిల్లా పరిషత్ నిధులనుంచి 7లక్షలు ఖర్చు చేసి అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పనులను నాణ్యవంతంగా వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో, వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, వెల్టూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అర్. జగదీశ్వర్ రెడ్డి, గ్రామ ప్రస్తుత (మాజీ) సర్పంచ్ అర్.శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, ఆర్. పెద్ద శ్రీనివాస్ రెడ్డి, డిఎస్.మహేష్, టైలర్ రవి, మాజీ ఎంపీటీసీలు సి. వెంకటయ్య, దామోదర్ రెడ్డి, చాపల సత్యరెడ్డి, ఎన్. శివశంకర్, మాజీ సర్పంచ్ లు, గట్టు యాదవ్, తిరుపతి రెడ్డి, కుర్వ బాల్ చంద్రయ్య, బోయిని రమేష్, చింతకాయల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, తసిల్దార్ ఎన్. సరస్వతి, ఎంపీఓ పుష్ప, పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ సెక్రెటరీ వెంకటస్వామి, టిఎంఆర్ నాయకులు, ఉప్పరి రామచంద్రయ్య, పట్నం సత్తన్న, వడ్డే శేఖర్, డి.వివేక్ సాగర్, డీలర్ శ్రీనివాసులు, కరుణాకర్ రెడ్డి, అమ్మపల్లె బాలు, డి.శేఖర్, డి.రవి సాగర్, ఎం.కృష్ణ, చందు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గువ్వల బాల్ రాజ్ చిల్లర చిలిపి చేష్టలు మానుకో..

### – ఛత్రు నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ ఛైర్మన్

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 16

అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ చైర్మన్ మాజీ సర్పంచ్ వీ చత్రు నాయక్. అచ్చంపేట పట్టణం లో భ్రమరాంబ దేవాలయం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు పూజా కార్యక్రమం లో ఉంటె కావాలనే ఉద్దేశపూర్వకంగా రగడ చేయాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దేవాలయంలోకి దూసుకొచ్చి రాద్ధాంతం సృష్టించారని గమనించిన పోలీసులు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా చూశారని అక్కడ ఎలాంటి ఘర్షణ జరగలేదని కావాలనే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాద్ధాంతం చేస్తున్నారని ఇలాంటి చిల్లర చిలిపి చేష్టలు గువ్వల బాలరాజుకు కొత్తేమీ కాదని గత 15 సంవత్సరాల లో అనేక సంఘటనలు కు అతనే కారణమని ,గుడుల వద్ద బడుల వద్ద రాజకీయం చేసే చిల్లర వ్యక్తి గువ్వల బాలరాజు అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ చైర్మన్ మాజీ సర్పంచ్ వీ చత్రు నాయక్ అన్నారు, మాజీ ఎమ్మెల్యే అనేక సార్లు ఇలాంటి చిల్లర చిలిపి చేష్టలు చేశారని ప్రజల్లో ఉనికి కోల్పోయి మతస్థిమితం కోల్పోయి ఇలాంటివి చేస్తుంటారని. ప్రజలు తిరస్కరించిన మార్పు రాలేదు అని అన్నారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్న గువ్వల బాలరాజు గుడుల దగ్గర కుల రాజకీయాలు చేయొద్దని అన్నారు, గోపాల్ రెడ్డి పై మాజి ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ నిరాదరణ ఆరోపణలు మానుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంద మల్లికార్జున్, నాయిని జైపాల్,జబ్బు వెంకట్ యాదవ్, చింతల రాజ్ గోపాల్, కృష్ణ నాయక్,దేవేందర్, శివ,శక్రూ నాయక్, సైదులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

### మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కమిషనర్ శాంతి కుమార్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 16

పట్టణ కేంద్రం లోని ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం జరిగిందని మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కమిషనర్ పి. శాంతి కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. యాభై ఆరు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు.గత సమావేశంలోని టేబుల్ అంశములతో సహా సభ్యులకు వినిపించడం జరిగిందని అన్నారు.యాభై ఆరు అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించనైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,కౌన్సిలర్లు, భూసాని రాము,తునమ్ రోజా,సంగీత రవి, పేర్ల యమునా జంప,సునీత జై సింగ్. నర్కుటీ గజానంద్,చకిలేలా అలివేలు,దొంగరి రేవతి శంకర్,కర్నే నాగజ్యోతి నాగరాజు,గుగులోత్ శంకర్,కొలుపుల శంకర్,బిజ్జాల అనిల్ మాధవి,కో ఆప్షన్లు గుండాల ఏకాంత నరసయ్య,కుర్ర కవిత శ్రీనివాస్, మహమ్మద్ జలీల్, జలగం శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

### శ్రీ సంగమేశ్వర మందిరంలో శివదీక్ష మాలధారణ... రచ్చన్న గురుస్వామి...

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ టౌన్ జనవరి :16

సదాశివపేట పట్టణంలో గురువారం నాడు శివ దీక్ష మాల ధారణ ద్వారా గురువారం నాడు పట్టణంలోని అన్ని శివాలయాలలోహాశివ దీక్ష మాలదరణ వేసి శివనామ స్మరణతో మారుమోగాయి. స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో రాచన్న గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు పట్టణంలోని 26 మంది కి శివ దీక్షహామాలలను వేశారు. ఈ సందర్భంగా రాచన్న గురుస్వామి. ఆలయపూజారిబి. ఎన్.నారాయణరావులు మాట్లాడుతూ. శివదీక్ష మాల ధారణ వేసుకోవడం పూర్వజన్మ సుకృతం ఇట్టి మాల ధారణలో దీక్ష పొందిన స్వామి 40 రోజులపాటు నిత్యము సూర్యోదయం కన్నా ముందు స్నానమాచరించి శివనామ స్మరణ చేయాలని అదేవిధంగా సాయంత్రం సూర్యుడు అస్తమించిన తర్వాతహా స్నానం ఆచరించి



శివనామస్మరణ ద్వారా భక్తిని చాటుకోవాలని. ఆ పరమశివుని కృపతో కష్టాలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు. ఆయురారోగ్యాలు. కోరినా కోరికలు. సిద్ధిస్తాయని మాల ధారణ స్వాములు నిష్టతో 40 రోజులపాటుహా భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణ చేసి శివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మండల దినములు దీక్షలో ఉండి శివరాత్రి రోజుహా వరకు శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామివారికి ఇరుముడి సమర్పించి శివరాత్రి రోజున శివపాగ దర్శనం చేసుకొని మరుసటి రోజు మాల విరమణ చేసుకోవాలని 40 రోజులపాటు స్వాములు భక్తి శ్రద్ధలతో శివ నామస్మరణ చేయాలన్నారు. కొలిచిన వారికి కొండంత ఆ పార్వతీ పరమేశ్వరుడని వారి కృపతోహా మండల దీక్షలు భక్తిశ్రద్ధలతో జరిగేలా చూడాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం గురుస్వామి.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 16



ఈనెల 19న మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం ఆనాడు అడ్డుపడిన తెలంగాణ ద్రోహులకు తరిమికొట్టిన ఘనత ఉద్యమకారులదేనని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి ర్యాలీగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం జిల్లా కోఆర్డినేటర్ కొండ వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు అన్నపురం వెంకన్న గౌడ్, గౌరవ అధ్యక్షుడు గుద్దేటి మల్లయ్య, మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య గౌడ్, నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి, మన్నెం వెంకన్న, ప్రతాపని లక్ష్మయ్య, కోదునూరి సధాకర్, వేల్పుల వెంకన్న, పైండ్ల వెంకటయ్య, మంగళపల్లి నాగరాజు, హుస్సేన్ నాయక్, పంజాల బుచ్చిరాములు గౌడ్, మహంకాళి దేవేందర్, రమేష్, పంతం సురేందర్, సుధాకర్, యాకయ్య, విద్యాసాగర్, అనంతరెడ్డి, కేదారి, బుచ్చిరెడ్డి, గద్దల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో కారోబార్ భైన రవికుమార్ స్మారకార్థంగా.. కబడ్డీ పోటీలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 16

పెద్ద వంగర మండలం కేంద్రంలో ఉప్పరగూడెం గ్రామానికి చెందిన కారోబార్ భైన రవికుమార్ స్మారకార్థం తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా కొనసాగుతున్న నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. కబడ్డీ పోటీల్లో 16 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. మెదటి బహుమతి తెలంగాణ యూత్ ఉప్పరగూడెం టీం, రెండో స్థానంలో హరిపిరాల సూపర్ స్టార్ 11టీం క్రీడాకారులు నిలిచారు. మొదటి బహుమతి రూ.8.016, రెండో బహుమతి రూ.4,016, బెస్టు రైడర్ల్ గా నానబాల



గణేష్, రాకేష్ ఎంపిక కాగా యూత్ సభ్యులతో కలసి భైన శోభన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం సాంబయ్య, భైన నవీన్, దుంపల అశోక్, వెంకన్న, రాజు, శ్రీను, విష్ణు, రాజు, శోభన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయి

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

క్రీడలు మనలో సంకల్ప శక్తిని, ఒడిదుదు కులను, అధిగమించే సామర్థ్యాన్ని పెంచి ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని ఎమ్మెల్యే మేగారెడ్డి అన్నారు. గురువారం వెల్టూరు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సీఎం కప్ 2025 క్రీడా పోటీలలో గెలుపొందిన క్రిడా కారులకు మెమెంటోలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ఈ క్రమంలో నూతన స్టేడియాలను నిర్మిస్తూ, క్రీడకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించి, వారికి కావలసిన సదుపాయలు సమకూర్చిన ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డిని ప్రత్యేకంగా శాలువతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తుందని, క్రీడలతో దేహ దారుడ్యం లభించడమే గాక, అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందవచ్చునని ఆయన అన్నారు.

ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించి యువత సన్మార్గంలో నడవాలని ఆయన సూచించారు. గ్రామంలో గత 5 రోజులుగా క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు రాజశేఖర్, డి.ఉదయ్ సాగర్, సతీష్, ధర్మేందర్లను, ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో, వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, గ్రామ (మాజీ) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, డిఎస్. మహేష్, ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి,తాసిల్దార్ ఎన్.సరస్వతి, ఎంపీఓ పుష్ప, పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ సెక్రెటరీ వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ లు, సి.వెంకటయ్య, దామోదర్ రెడ్డి, చాపల సత్య రెడ్డి, ఎన్.శివశంకర్, సర్పంచులు, మణిగిల్ల తిరుపతి రెడ్డి, బోయిని రమేష్, కుర్వ బాల్ చంద్రయ్య, టిఎంఆర్ నాయకులు, ఉప్పరి రామచంద్రయ్య, టైలర్ రవి, గట్టు యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, చింతకాయల వెంకటేష్, పట్నం సత్తన్న, వడ్డే శేఖర్, డి.వివేక్ సాగర్, డీలర్ శ్రీనివాసులు, కర్ణాకర్ రెడ్డి, అమ్మ పల్లె బాలు, క్రీడాకారులు, మరియు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొములగట్టు వెంకటేశ్వర స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామ శివారులో గల కొముల గట్టు వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంక్రాంతి పండుగ కనుమ మరుసటి రోజున కొముల గట్టు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆయన ఆలయన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సతీష్, సుభాష్ గౌడ్, బాల్ రాజ్, ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 16

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న,జాటోత్ బిక్షపతి లు డిమాండ్ చేశారు. ఖమ్మం వరంగల్ జిల్లాల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గురువారం డివిజన్ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి తిరిగి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు రైతులకు అని చెప్పి పదేపదే మోసం చేస్తున్నాయి తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు.ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు రాక భూమిపై ఎలాంటి హక్కు లేక బ్యాంకులో రుణాలు తీసుకోకుండా అనేక అవస్థలు పడుతున్నారని, అట్టి భూములకు పట్టా పాస్ పుస్తకాల కోసం పాలక ప్రభుత్వంపై పోరాటం రైతు కూలీసంఘం కోసం పాలక ప్రభుత్వాలపై పోరాటం రైతు కూలి సంఘం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయక నల్ల చట్టాలను ఉపసంహరించుకునే విధంగా పోరాడిన ఘనత అఖిలభారత రైతుకూలీ సంఘం అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని గొప్పలు చెప్పి రైతు భరోసా రైతు రుణమాఫీ రైతు బోనస్ అని ఆశ చూపి ఓట్లు దండుకొని గద్దెనెక్కి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యిచూపారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సురేష్, యుగేందర్, నరసింహులు, మల్లేష్, వెంకటయ్య, ఐలయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ మాల్ట్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మేగారెడ్డి



పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామ స్టేజ్ దగ్గర నేషనల్ హైవే పక్కన నూతనంగా నిర్మించబడిన హెల్త్ మాల్ట్ ఫ్రూట్స్ షాపును, గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మనిషి ఆరోగ్యంగా ఉండడం వలన రోజురోజుకు ఆయుష్ పెరుగుతుందని దీనికి కారణం మనిషి ఆయుషు 120 సంవత్సరాలు మాత్రమే మనిషికి ఉన్నంత ఆయుష్ భూమి మీద ఏ ప్రాణికి లేదు అన్నారు. తీసుకునే ఆహారంతో పాటు, ప్రతి రోజు ఉదయాన్నే నడక, చిన్నపాటి ఎక్సర్సైజు, చేయడం వల్ల, మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు ఒక ఆపిల్ పండు తింటే డాక్టర్ తో పని ఉండదు. అలాగే రోజు ఒక నిమ్మకాయ శరీరంలోకి తీసుకోవడం వల్ల మనిషి శరీరంలోని క్రొవ్వు దరిదాపులకు రాదు. పాలు తీసుకోవడం వల్ల ఎముకలకు చక్కటి ఔషధం. ప్రతిరోజు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ లో తరచుగా ఓట్స్ తీసుకోవాలి. పండ్ల రసాలు తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యంగా, మేధాశక్తి పెంపొందించుటకు, మనిషి ఆయుషు పెరుగుతుందని చెప్పవచ్చు. హెల్త్ మార్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, మనిషికి అవసరం పడే డ్రై ఫ్రూట్స్, రాగి పాలు, ములికల నౌ ఐస్ క్రీమ్ చాయి, జాగ్రీ డ్రై ఫ్రూట్స్, మిల్లెట్స్, అన్ని కలిపి హెల్త్ మార్ట్ షాపులో, ఎమ్మార్పీ ధరలకు ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని నిర్వాహకులు చెప్పారు. మా విన్నపాన్ని మన్నించి హెల్త్ మార్ట్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారికి నాగపురి బాలకృష్ణ, సూగూర్ నవీన్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.జగదీశ్వర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.రామకృష్ణారెడ్డి, గ్రామ (మాజీ) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు దామోదర్ రెడ్డి, సి.వెంకటయ్య, చాపల సత్య రెడ్డి, ఎన్. శివశంకర్, మాజీ సర్పంచులు గట్టు యాదవ్, బోయిని రమేష్, తిరుపతి రెడ్డి, సి.వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, టైలర్ రవి, టిఎంఆర్ నాయకులు, ఉప్పరి రామచంద్రయ్య, దిండు చంద్రశేఖర్ సాగర్, పట్నం సత్తన్న, డి.శేఖర్, అమ్మపల్లె బాలు, కర్ణాకర్ రెడ్డి, వడ్డే శేఖర్, డి.రవి సాగర్,డీలర్ శ్రీనివాసులు, డి.వివేక్ సాగర్, ఎం.కృష్ణ,చందు రెడ్డి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నమందడిలో కాంగ్రెస్ కార్యకర్త సతీమణి మృతి

## -పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామ కాంగ్రెస్ కార్యకర్త సురేష్ గౌడ్ సతీమణి లక్ష్మమ్మ గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు.లక్ష్మమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే మృతి చెందిన మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉండటాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.